మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 19 మార్చి 2024 పేజీలు 8




# ఆగని సరఫరా

- మట్టిని జేసీబీతో తవ్వి ట్రాక్టర్‌లో నింపి ఫిల్టర్ చేసి టిప్పర్, ట్రాక్టర్‌లో ద్వారా సరఫరా
- ఎంఎల్ఏ ఆదేశాలు పట్టించుకోని ఇసుక మాఫియా

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండల పరిధిలోని ఇప్పటూర్ చౌటపల్లి కారూర్ మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఫిల్టర్ ఇసుక రవాణా చేస్తున్నారు. అదికారులు చర్యలు తీసుకున్నా జరిమానాలు విధించినా వాహనాలు సీజ్ చేసినా తమను ఎవ్వరూ ఏమీ చేయలేరు అన్నట్లు చర్యలకు సై జరిమానాలు కడతాం సీజ్ చేసిన వాహనాలను విడిపించుకుని పోయి తిరిగి ఫిల్టర్ ఇసుక రవాణా కొనసాగిస్తామని ధీమాతో తిరిగి ఫిల్టర్ ఇసుక సరఫరా చేస్తున్నారు.గత కొన్ని నెలలుగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి మండల స్థాయి మైనింగ్, రెవెన్యూ పోలీసు అధికారులకు కఠినమైన నిబంధనలు పాటించాలి అని ఆదేశించినా అధికారుల ఆదేశాలు పట్టించుకోం అన్నచందంగా వ్యవహారిస్తున్నారు. మిగతా 2లో

# ప్రతి పక్షాలు బిజెపి పై విమర్శలు మానుకోవాలి

- భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సోమవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నేటి నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్ల మెంట్ పార్టీ కార్యాలయం నుంచి బిజెపి ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని ఆమె తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీలో చేరుతున్నట్లు వచ్చిన వార్తలు అవాస్తవం అని తెలిపారు. ప్రతిపక్షాలు భారతీయ జనతా పార్టీ పై బురదల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. వరుసగా పార్టీలో చేరికలు మొదలయ్యాయని నాగర్ కర్నూల్ జిల్లాలో మోడీ సభ భారీ ఎత్తున సక్సెస్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి మిగతా 2లో

# ఆశా నిరాశే..

- గొంతెమ్మకోర్కెలకు నో
- మర్రికాంగ్రెస్‌లో చేరికకు బ్రేక్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్థన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికకు బ్రేక్ పడ్డట్లు తెల్సింది. కాంగ్రెస్‌లో చేరే విషయంలో మర్రి గొంతెమ్మకోర్కెలే ఆయన పార్టీ మారటంలో ప్రతిబంధకాలుగా మారినట్లు తెల్సింది. మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్థన్ రెడ్డి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయిన వెంటనే తిరిగి ఎలాగైనా అధికారం చేజిక్కించుకునేందుకు పావులు కదుపుతూ వచ్చారు. ఈ క్రమంలో ఆయన స్వయంగా తనను కాంగ్రెస్ బిజెపిలు పార్టీల్లో చేరాలంటూ ఆహ్వానిస్తున్నా యని ఇప్పటివరకు తాను ఏనిర్ణయం తీసుకోలేదని ఒకవైపు స్పష్టం చేస్తూనే మరోవైపు ఎంపిగా పోటీ చేసేందుకు యత్నాలు మొదలు పెట్టారు. బిఆర్ఎస్ పరిస్థితి నానాటికి దిగజారుతుండటంతో కాంగ్రెస్‌వైపే మొగ్గుచూపుతూ ఆమేరకు ప్రయత్నాలు చేశారు. ఒకదశలో మల్కాజిగిరి టిక్కెట్టు ఖాయమన్న వార్తలు కూడా వచ్చాయి. ఐతే మర్రి కాంగ్రెస్‌లోకి రావడాన్ని మొదటినుండి జిల్లాకు చెందిన మంత్రితోపాటు ఆయన ప్రత్యర్థులు కూడా అభ్యంతరం చెపుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికి మర్రి కాంగ్రెస్‌లో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నాడు. ఈ క్రమంలో పార్టీ మారే విషయంలో నేడు రేపు అంటూ పలు తేదీలను కూడా ఆయన అనుచరవర్గం ప్రచారం చేస్తూ వచ్చింది. ఇటీవల మర్రి ఢిల్లీకిసైతం వెల్లి తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు కూడా ప్రచారం జరిగింది. వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మీట్‌ది ప్రెస్‌లో పాల్గొంటూ పార్టీలో చేరేందుకు ఒక గేటు తెరిచామంటూ వ్యాఖ్యానించడం ఆమేరకు బిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇతరులు కాంగ్రెస్‌లోకి పోలోమంటూ వస్తుండటంతో ఇదే క్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రికూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటాడని అందరూ భావించారు. కానీ మర్రి చేరికకు బ్రేక్ పడ్డట్లు తెల్సింది.

***గొంతెమ్మకోర్కెలే అడ్డంకి..*** దశాబ్దకాలం ఎమ్మెల్యేగా అధికారం చెలాయించిన మర్రికి ప్రోటోకాల్, అధికార హెూదా రుచి తెలియడంతో తిరిగి ఏవిధంగానైనా అదికారం చేజిక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఎంపి టిక్కెట్టుపై ఆశ పెంచుకున్నారు. మునిగిపోయే పడవలా ఉన్న బిఆర్ఎస్‌ను వీడి అదికార కాంగ్రెస్‌లో చేరేందుకు యత్నించిన ఆయన మల్కాజిగిరి ఎంపి టిక్కెట్టు మిగతా 2లో

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని సూపరింటెండెంట్ ఉమాదేవి ని అడిగి తెలుసుకున్నారు.

---

## వరుసగా వస్తున్న వార్త కథనాలపై...




# రియల్టర్లలో టెన్షన్ టెన్షన్

- ఎటు తేల్చని స్థితిలో అధికారులు - పరోక్షంగా సహకరించారని ఆరోపణలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనుక భాగంలో ఉన్న సర్వేనెంబర్ 746/ఈ/1, నాలుగు ఎకరాల వెంచర్, అదేవిధంగా ఈద్గ వెనకాల ఉన్న 736/2బి, 736/4, ఆరు ఎకరాల వెంచర్, 54/యు, గల అఖిల బేగం వెంచర్ లో ఉన్న జిపి ల్యాండ్ ను అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయించారని గత వారం రోజుల నుండి సూర్య దినపత్రికలో వరుసగా ప్రచురిస్తున్న వార్త కథనాలపై రియల్టర్లలో టెన్షన్ మొదలైందని చెప్పవచ్చు. గత ప్రభుత్వ హయాంలో కొందరి నేతల సహాయంతో కొందరు రియల్ వ్యాపారులు అనేక అక్రమాలకు తెరలేపారని, అవి ఒక్కొక్కటి బయట పడుతుండడంతో నేతల చుట్టూ తిరుగుతూ కాపాడాలని వేడుకుంటున్నారని తెలుస్తుంది, కొందరు రియల్టర్లు, సబ్ రిజిస్టర్ ఆఫీసులో చలామణి అయ్యే ఓ డాక్యుమెంట్ రైటర్ తో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఏ విధంగా బయటపడాలో దానిపై చర్చించుకుంటున్నారని తెలిసింది, అక్రమాలకు పాల్పడే రియల్టర్ల కు ఓ డాక్యుమెంట్ రైటర్ ఓ బాసుల వ్యవహరిస్తూ ఎలాంటి అక్రమమైన క్షణాల్లో చేసే సత్తా ఆ డాక్యుమెంట్ రైటర్ కు ఉందని పట్టణ ప్రజలు బహిరంగంగానే మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
19 మార్చి 2024

## ప్రతి పక్షాలు బిజెపి పై విమర్శలు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొని బిజెపి పై మాట్లాడిన తీరు ప్రజలు గుర్తించాలని ఆమె అన్నారు. చాలామంది మహబూబ్ నగర్ ముఖ్య నాయకులు పార్టీ వీడటానికి జితేందర్ రెడ్డే కారణమని ఆమె అన్నారు. గతంలో పార్టీ విడాను అని మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అవి ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. పత్రిక సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజ రెడ్డి, పి.శీనీవాస్ రెడ్డి,కృష్ణ వర్ధన్ రెడ్డి, అంజయ్య, రాజేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆశా నిరాశే..

(మొదటి పేజీ తరువాయి)

ఆశిస్తూ వచ్చారు. ఐతే మొదటినుండి మల్కాజిగిరికి కాంగ్రెసలో పోటీ అదికంగా ఉండటం ఒక అంశంకాగా అక్కడినుండి బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమన్నట్లు ప్రచారం జరుగుతుండటం సర్వేలు వెల్లడిస్తుండటంతో ఓడితే తన రాజకీయ భవిష్యత్ ఏంటన్న విషయంలో మర్రి డైలమాలో పడ్డట్లు తెల్సింది. మల్కాజిగిరి పెద్ద నియోజకవర్గం కావడంతో ఎన్నికల్లో ఖర్చుసైతం తడసి మోపెడవుతుందని ఓడితే డబ్బు పాయె పదవి పాయె పార్టీ మారినా ఫలితం దక్కక పోయె అన్నట్లు రెంటికి చెడ్డ రేవటిలా మారుతుందని బావించినట్లు సమాచారం. ఈ క్రమంలో అక్కడ ఓడితే తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరినట్లు తెల్సింది. ఐతే ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో ఎంతోకాలంగా అదికారంలేకపోయినా పార్టీ కోసం పనిచేస్తూ అవకాశాలకోసం వేచిఉండిన వారికి తోడుగా చేరికలతో ఓవర్‌లోడ్ అవుతున్న పరిస్థితుల్లో మర్రికి రెండు అవకాశాలు ఇవ్వడమే కాదు ఇస్తామన్న హామీ కూడా ఇచ్చే పరిస్థితి లేకుండాపోయినట్లు తెల్సింది. మర్రి గొంతెమ్మకోర్కెలకు సిఎం నో చెప్పినట్లు తెల్సింది. ఇదేగాక మల్కాజిగిరి ఎంపి స్థానానికి మారిన రాజకీయ సమీకరణ పరిస్థితుల్లో కొత్త పేర్లు తెరపైకి వస్తుండటంతో ఎఐసిసి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియని పరిస్థితిలో మర్రికి మల్కాజిగిరి ఎంపి టిక్కెట్టు గానీ ఎమ్మెల్సీ టిక్కెట్టు గానీ అందని ద్రాక్షలా మారినట్లు తెల్సింది. ఈ పరిస్థితుల్లో చేసేదేమీ లేక ప్రస్తుతానికి ఉన్న చోటే ఉండటానికి బిఆర్ఎస్‌లో కొనసాగెందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## రియల్టర్లలో టెన్షన్ టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

చర్చించుకుంటున్నారు, ఇంత తతంగం జరుగుతున్న, పత్రికల్లో వస్తున్న వార్తలకు ఎటు తేల్చని స్థితిలో మున్సిపల్ అధికారులు ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుందని చెప్పకనే చెప్పవచ్చు, అక్రమ వెంచర్లకు అధికారులు పరోక్షంగా సహకరించారనే విమర్శలు గుప్పిస్తున్నాయి, మున్సిపల్ అధికారుల దృష్టికి వచ్చిన అక్రమ వెంచర్లపై ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం ఏంటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు,746/ఈ/1 సర్వే నెంబర్ గల వెంచర్ లో అసంపూర్తిగా రాళ్ల ను తొలగించి, ఆ రాళ్ళను అక్కడే వదిలేయడం సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి, అక్రమ వెంచర్లని అధికారులకు తెలిస్తే పూర్తిగా రాళ్లను తొలగించాలని, తొలగించిన రాళ్లను అక్కడి నుండి తీసివేయాలని, అప్పుడు కొనుగోలుదారులు మోసపోయే అవకాశం ఉండదని పట్టణ ప్రజలు కోరుతున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2018 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు వంద రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఉచిత టైలరింగ్ శిక్షణ పై అవగాహన కార్యక్రమాని ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కావున లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్ శెట్టి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ జి. శ్రీనివాస్, ఎంపీడీవో జానయ్య , డిపిఎం మాస, ఏపీఎం బస్వరాజ్, సిసి అరుణ్ టిపి, ఎఫ్ఏ లు, వివో ఏ కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

## ఈనెల 20న సర్వసభ్య సమావేశం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఈనెల 20న మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకట్ రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

## ఆగని సరఫరా

(మొదటి పేజీ తరువాయి)



వారు చేసే వ్యాపారం రాత్రి సమయంలో కదా అధికారులు ఏం చేయాలో తోచని స్థితిలో ఉన్నారు. ఇసుక దందా చేసే వారు ఇలా మళ్ళీ మళ్ళీ కొనసాగిస్తున్నార అంటే వారికి ఎందరో సహకారం ఉండొచ్చు కదా అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని అందుకే తిరిగి ఫిల్టర్ ఇసుక రవాణా కొనసాగుతోంది అని ఆయా గ్రామాల ప్రజలు రైతులు చెబుతున్నారు. వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది అని పలువురు అంటున్నారు.ట్రాక్టర్ ట్రిప్పుకు 3500 రూపాయలు, టిప్పర్ ట్రిప్పుకు 30000 వెల రూపాయలకు అమ్ముతున్నారు అని దోచుకున్నోడికి దోచుకున్నంత ఉంది అని ఈ వ్యాపారం చేసే వారి గురించి అక్కడక్కడ మాట్లాడుతున్నారు. ఏదిఏమైనా జేసీబీతో మట్టిని తీసి ఫిల్టర్ ఇసుకగా మార్చడం ద్వారా సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. అధికారులు ఇసుక సరఫరా చేసే వారిపై జరిమానాలతోనే సరిపెట్టడంతో ఇంతేకదా అని అప్పుడప్పుడు జరిమానాలు విధించినా వారి వ్యాపారాలలో లాభాలు ఎక్కువగా ఉన్నాయని పుణః ప్రారంభిస్తున్నారు. జరిమానాలు తమకేమీ కొత్తకాదు ఎన్ని సార్లు అయినా జరిమానాలు కడతాం ఫిల్టర్ ఇసుక రవాణా కొనసాగిస్తామని ధీమా వ్యక్తంచేశారు. వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న కొందరు రైతులే ఈ తతంగం అంతా కొనసాగిస్తున్నారు. కొందరు రైతుల తమ పొలాల్లో మట్టిని ట్రిప్పుల లెక్కన అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వేసవి కాలం సంభవిస్తుడటంతో రైతుల బోరు బావుల్లో నీరు మరింతగా అడుగంటి పోతున్నాయి అని వాపోతున్నారు.ఎవరికి చెప్పినా తమ గోడును పట్టించుకోరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అడిగే నాథుడే లేదని ప్రజలు అంటున్నారు. రైతులు తమ పట్టా పొలంలో మట్టిని అమ్ముకునే అదికారం ఉందా ఎన్ని ఫీట్లవరకు ఆ రైతులకు హక్కు ఉంది అని అధికారులు అవగాహన కల్పించాలని ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ఇసుక గృహ కట్టడాలు, ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లకు అవసరం ఉంది కానీ ఇలా ఫిల్టర్ ఇసుక ద్వారా నిర్మాణం చేయవద్దు అని అధికారులు అవగాహన కల్పించాలని ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వమే ఇసుక సరఫరా చేసే వెసులుబాటు కల్పించాలి అని కొలుస్తున్నారు. మట్టి సహజ సంపద మట్టిని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే వాగు పరిసర ప్రాంతాల్లో కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించడం జరిగిందని ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సహజ వనరులను కాపాడే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ నాన్య నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గిర్దావారు కిరణ్ కుమార్ కు ఇసుక డంప్ ను సీజ్ చేయాలని ఆదేశించారు.

## జర్నలిస్ట్‌లకు న్యాయం జరిగేలా చూస్తాను - ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



**వనపర్తి రాజీవ్ చౌక్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లో వనపర్తి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ కార్యవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని కలిసి అనేక డిమాండ్ల పైన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ఉపాధ్యక్షులు కే రవిశంకర్ గౌడ్, డి, రవికుమార్, కాటేపాగ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి పవన్, కోశాధికారి రామకృష్ణారెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు ,జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ.... వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలతో పాటు అక్రిడేషన్ కార్డులో జరిగిన అవకతవకలు గతంలో ఇళ్ల స్థలాలు పొందిన జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఇళ్లస్థలాలు పొందని జర్నలిస్టులకు కొత్తగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని , గతంలో ఉన్న అక్రిడేషన్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ..... జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తానని, గతంలో జరిగిన అక్రమాలను పై విచారణ చేస్తానని, ఈ సందర్భంగా జర్నలిస్ట్ లకు హామీ ఇచ్చారు. అక్రిడేషన్ కమిటీలో కూడా జరిగిన మోసాల పై తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ యూనియన్ సంఘాల ఆగడాలను అరికట్టాలని, జర్నలిస్టుల కోరిక మేరకు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల డిమాండ్ మేరకు ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కే. రవిశంకర్ గౌడ్, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అతి తొందరలోనే ప్రెస్ క్లబ్ కమిటీతో తాను స్వయంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ పట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ సభ్యులు కడమంచి శేఖర్, సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుకు కృషి చేస్తా : ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పొమల్ గ్రామాన్ని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి సందర్శించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకున్నారు.గ్రామంలో అక్కడ ఉన్న డ్రైనేజీ రోడ్ల సమస్యలపై కాంగ్రెస్ నాయకులతో దుశ్యంత్ రెడ్డి చర్చించడం జరిగింది.త్వరలోనే రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్ :** మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లో మోడల్ బేసిక్ హై స్కూల్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహాత్మా గాంధీ రోడ్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు జిల్లాల్లో 59 పరీక్షా కేంద్రాల్లో జ 12738 విద్యార్థినీ,విద్యార్థులు కేటాయించగా సోమవారం 12689 విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని(99.61 శాతం) తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, అత్యవసర మందులు అందు బాటు లో ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ విధించడం జరిగిందని అన్నారు.పరీక్ష కేంద్రం లోకి ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి లోనికి పంపాలని,సెల్ ఫోన్ లను అనుమతించ వద్దని ఆదేశించారు. పరీక్షల ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరియైన భద్రత మధ్య ఎస్కార్టుతో తరలించాలని చీఫ్ సూపరిండెంట్, పోలీస్ సిబ్బంది, సంబంధిత సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు. ఈ పరీక్షా కేంద్రాల తనిఖీలలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, సూపరిండెంట్, ఇన్విజి లెటర్ లు, తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు

## - ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ధనిక, పేద, కులం, మతం తేడాలు లేకుండా అందరికీ సమానంగా రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని, మే 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లలో ఇంకా ఎవరికైనా ఓటుహక్కు లేకపోతే అధికారుల దృష్టికి తీసుకువస్తే, ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో దివ్యాంగులు, 85 పైబడిన వృద్ధులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం ఈసీఐ కల్పించిందని ప్రతి ఒక్కరూ ఫారం 12 డీని సమర్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ట్రాన్స్ జెండర్లు అందరూ జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు, ఓటు హక్కు పొందాలని చెప్పారు. అంధులకు ఓటు వేసేందుకు బ్రెయిలీ బ్యాలట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో కూడా అందరికీ చక్కని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీ బాయి, వికలాంగుల హక్కుల సంఘం సభ్యులు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణ మానవ ప్రభావం అనే బ్రోచర్ విడుదల




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ మరియు మానవ జీవితంపై దాన్ని ప్రభావం అనే అంశంపై ఈ నెల 26 నుండి ఏప్రిల్ 2 వరకు వారం రోజులపాటు జరిగే జాతీయస్థాయి కార్యాశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి ఇన్చార్జ్ రిజిస్ట్రార్ పాలమూరు యూనివర్సిటీ జ్యోతి ప్రజ్వలన అనంతరం జీవో వైవిధ్య జాతీయస్థాయి కార్యాశాకు సంబంధించిన బ్రోచర్ను విడుదల చేయడం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, విశ్వం కోటానుకోట్ల నక్షత్రాలు వాటి చుట్టూ తిరిగే గ్రహాలు వీటిలో దేనికి లేని ప్రత్యేకత మన భూమి సొంతం అదే జీవం లెక్కకు మిక్కిలి మొక్కలు అందమైన పక్షులు నేల మీద ఉండే జంతువులు సముద్ర జాతులతో ఏర్పడ్డ జీవో వైవిధ్యం భూమాతకు ఎక్కడలేని శోభన తెస్తోందన్నారు. సజీవ చిత్రాన్ని మానవుడు తన స్వార్థం కోసం చెరిపేస్తున్నాడు. చివరకు తన ఉనికికే ఎసరు పెట్టుకుంటున్నాడు. మొక్కలు జంతువులు ఒకదానిపై ఒకటి ఆధారపడి జీవిస్తుంటాయి. కానీ మానవుడు తన మేదస్సుతో ప్రకృతిపై పెత్తనం చెలాయించడం మొదలుపెట్టాడు ఏదో కొంతకాలం మినహా మనిషి చరిత్ర మొత్తం ప్రకృతిని నాశనం చేయడం జీవవైవిధ్యాన్ని దెబ్బడంతోనే ముడిపడి ఉంది మానవుడు అడవులను నాశనం చేయడం వల్ల అక్కడి జీవజాతి దెబ్బతిని ప్రకృతి ప్రకోపానికి గురైతే ఎలా ఉంటుందో కరోనా వైరస్ వ్యాప్తి ద్వారా ప్రపంచ దేశాలన్నీ ఎలా వణికిపోయాయో గుర్తు చేశారు. అలాగే పాలమూరు యూనివర్సిటీ ఏర్పాటైనప్పటినుండి ఇప్పటివరకు అక్కడ సంచరిస్తున్న జీవ వైవిధ్య జాతులను రక్షించేందుకు పాలమూరు యూనివర్సిటీ చుట్టూ ప్రహరి గోడను నిర్మించి వాటికి కావలసిన ఆహార పదార్థాలను సమకూరుస్తూ జీవ జాతిని కాపాడటం జరుగుతుందని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతి మనిషిపై ఆధారపడలేదు మనిషే ప్రకృతిపై ఆధారపడి బతుకుతున్నాడని గ్రహిస్తే మనం ఏం చేయాలో ఇట్టే అర్థమవుతుందంటూ పట్టుమని ఒక చీమను కూడా పుట్టించలేం కానీ ఎన్నో పెద్ద పెద్ద జీవాలను చిన్నచిన్న ప్రాణాలను అదేపనిగా పొట్టన పెట్టుకుంటున్నాం సృష్టించే శక్తి లేని మనకెక్కడిది అంతం చేసే అధికారం ఇప్పుడు అంతరించిన ప్రతి పక్షి ప్రతి మొక్క మనల్ని ఇదే ప్రశ్నిస్తుంది కనుమరుగైన ప్రతి జీవం ప్రతి జాతి మనల్ని ఈ మాట మీదే ప్రశ్నిస్తుంది అంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి కార్యాశాల కన్వీనర్ అమీనా ముంతాజ్ జహాన్, లైఫ్ సైన్సెస్ కు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన




**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని దావాజిపల్లి గ్రామంలో సోమవారం శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మహిళలకు బాలల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు ఉపాధి కూలీలను మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా ఎదురయ్యే పరిణామాలు అనారోగ్య సమస్యలను వివరించారు, ఆర్థిక భద్రత సరైన విద్య లేకపోవడం,జన్యుపరంగ అసాధారణ పిల్లల జననాలు ఇలాంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు, గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపేందుకు ప్రయత్నాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు, బాల్య వివాహాల నిర్మూలన కోసం తీసుకోవాల్సిన చర్యలపై అయన మహిళల పలు సూచనలు చేశారు, అనంతరం ఆన్ లైన్ సైబర్ నెరలపైన, ఆన్ లైన్ భద్రత, పిల్లల భద్రత,మాధకద్రవ్యాల వినియోగాలపై అవగాహన కల్పించారు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098,112,181,100 నెంబర్లను గ్రామస్తులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి నరేందర్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్, దావాజీపల్లి గ్రామ పిల్డ్ అసిస్టెంట్ గోపాల్ గౌడ్, మహిళ సంఘుల సభ్యులు,ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక పరీక్షల కేంద్రాలలో సోమవారం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బాలుర ఉన్నత పాఠశాల సెంటర్ 120 మంది విద్యార్థులకు గాను అందరూ పరీక్షలకు హాజరైనట్లు పరీక్ష చీఫ్ సూపర్డెంట్ అజీమ్ పాషా తెలిపారు, బాలికలను ఒక పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సెంటర్ 143 మంది విద్యార్థులకు గాను 100% విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపర్నెంట్ సురేష్ తెలిపారు, పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు, పరీక్షా కేంద్రాలను పానగల్ ఎస్సై వేణు పర్యవేక్షించారు, విద్యార్థుల కోసం ముందస్తుగా పానగల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రథమ చికిత్స కిట్టును అందుబాటులో ఉంచారు, రెండు కేంద్రాలలో వార్షిక పరీక్షలను డిపార్ట్మెంటల్ అధికారులు మంజుల రవీందర్ రెడ్డిలు పర్యవేక్షించారు.

## మృతుడికి కుటుంబానికి ఆర్థిక సహాయం



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని బహదూర్ గూడెం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మినిగ శంకరయ్య కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం పరామర్శించారు. శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి జూపల్లి కృష్ణారావు శంకరయ్య మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. స్థానిక నాయకులు చేత శంకరయ్య కుటుంబ సభ్యులకు మంత్రి జూపల్లి ఆర్థిక సహాయాన్ని అందజేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దర్గయ్య, వెంకటయ్య రాజయ్య, స్వామి, బాలపిరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుభాషిణికి మహిళా సాధికారిక అవార్డ్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.సుభాషిణికి సేవ్ గర్ల్ చైల్డ్, ముందడుగు ఫౌండషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సాధికారిక అవార్డ్ అందుకున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్న అంశంపై ఆమె చేస్తున్న కృషికి గానూ ఈ అవార్డును దక్కించుకున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా.అప్పియ చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసులు, అకాడమిక్ కోఆర్డినేటర్ రవీందర్ రావు,బొటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.సదాశివయ్య సూపరిండెంట్ రవి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సుభాషిణిని అభినందించారు.

## ఐదుగురు విద్యార్థులు గైరాజరు

**గోపాలపేట మెజర్‌న్యూస్:** గోపాల్పేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి మొత్తం సెంటర్లో బాలబాలికలు కలిపి 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఐదుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని 404 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలంలోని మన్నెవారిపల్లి. ఘనపూర్ ఎంపీటీసీలు చంద్రకళ రవీందర్, హరిలాల్, ఆంజనేయ తాండ మాజీ సర్పంచ్ నరసింహ,మోతిలాల్ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి నచ్చక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, మన్నెవారి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ లాలు ,స్టేట్ స్పోర్ట్స్ సెల్ ప్రెసిడెంట్ రాహుల్ రెడ్డి, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ్ నాయక్, మన్నె వారి పల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, ఎండీ దస్తగిరి నాయకులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన పదవ తరగతి పరీక్షలు

### - జిల్లాలో అత్యధికంగా 99.67 శాతం హాజరు



**నారాయణపేటటౌన్ మేజర్ న్యూస్:** పదవ తరగతి మొదటి రోజు పరీక్ష సజావుగా సాగింది. అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షల సమయానికే ఉదయం 09.30 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఎక్కడ కూడా ఏలాంటి సమస్యలు రాలేదు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ కూడా మాస్ కాపింగ్ తావు లేకుండా పరీక్షలు నిర్వహించడం జరిగింది. నారాయణపేట జిల్లా మొత్తంగా పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 7678 హాజరు కావాల్సి ఉండగా అందులో 7653 మంది విద్యార్థులు పరీక్ష హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా మొత్తం చూసుకున్నట్లయితే అత్యధికంగా 99.67 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారని నారాయణపేట జిల్లా డీఈవో మహమ్మద్ అబ్దుల్ గని తెలియజేశారు.

## కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం

### - మలాల ఐక్యావేదిక అధ్యక్షుడు గ్యాంగు హన్మంతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** కార్పొరేషన్ లో చైర్మన్ లలో ఒక్క చైర్మన్ కూడా మాలలకు కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని జాతీయ మాలల ఐక్యవేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హనుమంతు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాపు వాళ్లకు వేరే కులాలకు అన్ని కులాలకు కార్పొరేషన్ల చైర్మన్లు ఇవ్వడం జరిగింది అన్నారు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాల జాతికి చెందిన కూడా మాలలకు ఒక్క చైర్మన్ కూడా ఇవ్వలేదన్నారు తెలంగాణ రాష్ట్రంలోని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలంతా ఏకమై తగిన గుణపాఠం చెప్పాలన్నారు అంతే కాకుండా మాల ను చిన్న చూపు చూస్తే సహించేది లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు మాలలు ఓటు వేయలేదా అని ఆయన విమర్శించారు.

## వడ్డెర జైపాల్‌కు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వడం పట్ల హర్షం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** వడ్డెర జరపటి జైపాల్‌కు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పాలమూరు జిల్లా వనపర్తి జిల్లా వడ్డెర సంఘం నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కునికి కృతజ్ఞతలు తెలిపారు వడ్డెర సంఘం నాయకులు హైదరాబాదులోని జరుపడి జైపాల్ నివాసంలో కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీర్ల కాతల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మండల వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి గువ్వని రాములు వనపర్తి జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు పసుపుల గోపాల్ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాయని శ్రీశైలం మహబూబ్నగర్ జిల్లా నాయకులు గడ్డం చంద్రయ్య పీట్ల యాదయ్య జిల్లా నాయకులు దాసర్ల బీచుపల్లి మాయని శివ తదితరులున్నారు.

# త్రాగు నీరు లేక అల్లాడుతున్న సంకాపురం గ్రామ ప్రజలు

- నాలుగు రోజుల క్రితం బోరు మోటార్ చెడిపోయి..మరమ్మతులకు నోచుకోవడం లేదు
- గ్రామ సర్పంచుల పదవీ కాలం మురిసిపోవడం తో..పట్టించుకొనే నాథుడే లేడు
- నిధుల కొరత అంటూ తప్పించు కొంటున్నా ప్రత్యేక అధికారి
- చేసేది ఏమీ లేక.. బోరు మోటార్ మరమ్మతుల కోసం గ్రామంలో చందాలు వసూలు చేస్తున్నా గ్రామ ప్రజలు.





**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం ఐజ మండలం లో గల సంకాపూరం గ్రామంలో త్రాగు నీటి కోసం గత నాలుగు రోజులుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సర్పంచుల పదవీ కాలం ముగిసిపోవడం తో ఇట్టి విషయంపై పట్టించుకొనే నాథుడే కరువయ్యాడు.నూతన ప్రభుత్వం ఏర్పాటు తో.. అన్నీ గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది కానీ. నిధులు కేటా యించడం మరిచింది. మాకు బాధ్యత లేదనీ ప్రజా ప్రతినిధి లు. నిధుల కొరత అంటూ ప్రత్యేక అధికారి తప్పించుకొని తిరగడం తో చేసిది ఏమిలేక గ్రామంలో ప్రజలు బోరు మోటార్ మరమ్మతుల కోసం చందాలు వసూలు చేసుకోవడం జరుగుతుంది. కావున జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై స్పందించి గ్రామాల లో. త్రాగునీటి వనరుల కోసం.పారిశుధ్య పనుల నిమిత్తం నిధులు మంజూరు చేసి. మా గ్రామంలో ఎదుర్కొంటున్నా సమస్య జిల్లా లో ఏ గ్రామ ప్రజల కు రాకుండా చూడాలనీ సంకా పూరం గ్రామ ప్రజలు కోరు తున్నారు.

# వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - నడిగడ్డ హక్కుల పోరాట సమితి వాల్మీకి నాయకులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నడిగడ్డ హక్కుల పోరాట సమితి వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలకు వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రంగస్వామి మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు మాట్లాడుతూ వాల్మీకి బోయలకు ఈ మధ్య ఏర్పాటు చేసిన ఆయా కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అధికంగా ఉన్నటువంటి వాల్మీకి బోయలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో వాల్మీకి బోయలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు తనానికి గురైనారన్నారు. ఇప్పటికే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేయాలని దశాబ్దాలుగా మేము డిమాండ్ చేస్తున్నా, గత ప్రభుత్వము వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చినటువంటి హామీని నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా మా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని, అలాగే ఆర్థికంగా పరిపుష్టులు చేయుటకై ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవి అవని శ్రీ, ఎల్కూరు రంగన్న, వామనపల్లె మాజీ సర్పంచ్ ఆంజనేయులు, దాసరిపల్లి రాముడు, శంకరన్న, కృష్ణ, నరసింహులు, అరగిద్ద హనుమంతు, సుదర్శన్, గుండన్న, చిన్న వెంకటేష్, శేషంపల్లి ఆంజనేయులు, దయాకర్, తిమ్మప్ప, వీరేష్, లక్ష్మన్న, ఆశన్న, గార్లపాడులక్ష్మన్న, తిమ్మప్ప, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# రేపు టీబీ రోగులు పరీక్షలు చేయించుకోవాలి : మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ క్రిష్ణ, క్షయ నివారణ అధికారి మహ్మద్ రఫీఖ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని సబ్ సెంటర్ల నుండి టీబీ, క్షయ వ్యాధి అనుమానితులను నవాబ్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరకి తీసుకొని రావాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర ఆశా వర్కర్లకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులు ఉన్న అనుమానితులకు లేదా ఈ క్రింది వ్యాధి లక్షణాలు కలిగిన వారు అంటే నాలుగు లక్షణాలు ఉన్న వారు అవి రోజులకు మించి దగ్గు ఉన్నదా,సాయంకాలంజ్వరం,బరువు తగ్గుతూ ఉన్నావారు,రాత్రిళు ళ్ళ చెమటలు పడుతూ ఉన్నవారు పైన తెలిపిన లక్షణాలు ఉన్న వారిని బుధవారంరోజున తెమడ పరీక్షకు కల్లె(తెమడ) తీసుకురావాలని ఉదయం తొమ్మిది గంటలవరకు తప్పనిసరి తీసుకురావాలని అన్నారు.2017 నుండి 2023 సంవత్సరంలలో టీబీ మందులు తిని క్షయవ్యాధి (టీబీ)క్షయ లక్షణాలు ఉన్న వారిని తప్పనిసరి తీసుకొని రావలెను. దయచేసి సమయాన్ని దృష్టిలో పెట్టుకొనవలను. ఆశాలందరూ కొత్త టీబీ అనుమానితులను నిక్ష ఐడిలో జత చేసుకొని రాగలరని సూచించారు.

# సీసీ కుంటలో ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

### - వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో 4.గురు విద్యార్థులు గైర్హాజర్ - పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ సి.కృష్ణయ్య





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు సోమవారం చిన్నచింతకుంట మండలంలో ప్రశాంతంగా జరిగాయి మండలంలోని వడ్డేమాన్ జడ్పీ. హెచ్.ఎస్ చిన్నచింతకుంట జడ్.పి.హెచ్. ఎస్ కేంద్రాలలో పది పరీక్షలు నిర్వహించగా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి మొదటి రోజు కావడంతో వడ్డేమాన్ చిన్నచింతకుంట పరీక్ష కేంద్రాలకు గంటకు ముందే విద్యార్థులు చేరుకున్నారు దీంతో పరీక్ష చతుర్ల వద్ద విద్యార్థులు సందడి కనిపించింది పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు వెళ్లడానికి ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు గేటు ముందే విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు మండల కేంద్రంలోని చిన్నచింతకుంట పరీక్ష కేంద్రంలో 281 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరై పరీక్షలు వ్రాశారు వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో 200 మంది విద్యార్థులకు గాను 4.గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారని పరీక్ష కేంద్రము చీఫ్ సూపరిడెంట్ ఫయాజుద్దీన్ తెలిపారు వడ్డేమాన్ చిన్నచింతకుంట లో జరిగే పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ సి .కృష్ణయ్య పరిశీలించారు పరీక్షలు రాసే విద్యార్థులకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా చూడాలని పరీక్షల చీఫ్ సూపరిడెంట్ లను తహసిల్దార్ ఆదేశించారు చిన్నచింతకుంట పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరిడెంట్ గంగయ్య డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాసులు వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరిడెంట్ ఎండి ఫయాజుద్దీన్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సాయన్న పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం విడియో కాన్ఫరెన్స్

### - మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్



**కృష్ణ మేజర్‌న్యూస్:** రైతు నేస్తం విడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతు వేదికల ద్వారా నేరుగా రైతులతో మాట్లాడే కార్యక్రమాన్ని నేడు మంగళవారం మాగనూర్ రైతు వేదిక భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణ,మాగనూర్ ఉమ్మడి మండలాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని వరి పంట సాగు, యాజమాన్యం పద్ధతులు, జాగ్రత్తలు గురించి డాక్టర్ బి.శ్రీనివాస్ ప్లాంటి బ్రిడింగ్ శాస్త్రవేత్త మరియు ఆయిల్ ఫామ్ సాగు, పద్దతులు డాక్టర్ రాజశేఖర్ డిన్ ఆఫ్ అగ్రికల్చర్,కొండా లక్ష్మణ్ బాపూజీ,వేసవిలో వివిధ రకాల కూరగాయలు, ఉపయోగించే పురుగుమందులు గురించి డాక్టర్ కవిత ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ఎంటామాలజీ వివరించడం, సలహాలు సుచనలతో పాటు రైతుల యొక్క సందేహాలను తీర్చడం జరుగుతుందన్నారు.కావున ఉమ్మడి మండలాల రైతులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల పంటల సాగు కు సంబంధించిన పద్దతులను నేర్చుకోవాలని రైతులను మండల వ్యవసాయ అధికారి కోరారు.

## మాజీ డీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డిని కలిసిన జిల్లా మాత్స్య శాఖ అధ్యక్షులు కాంత్ కుమార్ ముదిరాజ్



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన నారాయణపేట మాత్స్య శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు డైరెక్టర్స్ ఈ రోజు శివకుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా %ఎజతీ% భవన్ లో కలిశారు.. అధ్యక్షులు కాంత్ కుమార్ నూతన డైరెక్టర్స్ ని శివకుమార్ రెడ్డి గారికి పరిచయం చేశారు.. అనంతరం జిల్లా ముదిరాజ్ ల అభివృద్ధి మరియు ముదిరాజుల సమస్యలు గురించి చర్చించారు..ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు నర్సింహా నాయుడు గారు, %జుఖుఎం% మాజీ ఛైర్మెన్ ఇద్దప్ప గారు, కోలా నర్సిములు గారు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విలేకరులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మేస్త్రి నాగరాజు మోటార్ సైకిల్ పైనుంచి కింద పడి గాయాలు కాగా అతనిని ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు వివరాలు ఇలా ఉన్నాయి వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన నాగరాజు మేస్త్రి పని నిమిత్తం మోటార్ సైకిల్ పై గోపాల్పేట కు వస్తుండగా వెనకనుంచి ఓ వ్యక్తి మోటార్ సైకిల్ పై వస్తు అస్వస్థకు గురై వెనుక నుంచి ఢీకొట్టడంతో నాగరాజుకు తలకు కాళ్లకు బలమైన గాయాలు తగిలాయి అక్కడ ఉన్న ముగ్గురు విలేకరులు కానిస్టేబుల్ ఆంజనేయులు సహాయంతో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి అతనిని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

## ఎంపీటీసీలు ,సర్పంచ్లు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి ఎంపిటిసి చంద్రకళ రవీందర్, ఘన్ పుర్ ఎంపిటిసి హరిలాల్, ఆంజనేయులు తండా సర్పంచ్ నరసింహ, మోతిలాల్,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి నచ్చక బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా సోమవారం ఎమ్మెల్యే డా.చిక్కుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతూ సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, మన్నె వారి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ లాలు ,స్టేట్ స్పోర్ట్స్ సెల్ ప్రెసిడెంట్ రాహుల్ రెడ్డి, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, మన్నె వారి పల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, ఎండి దస్తగిరి పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో మూడు సరిహద్దు చెక్పోస్టులు

### - ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేలకు మించి అమౌంట్ తీసుకు వెళ్ళకూడదు - ఆర్డీవో మాధవి



**అచ్చంపేట, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిందని ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలో మూడు ప్రదేశాల్లో సరిహద్దు చెప్పబోతున్న ఏర్పాటు చేశామని ప్రజలు తమ అవసరాల నిమిత్తం 50 వేల రూపాయలకు మించి ఎవరు తీసుకువెళ్లరాదని ఈనెల 17 నుంచి జూన్ 4 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఆర్డీవో మాధవి తెలిపారు సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్ వద్ద ఒక సరిహద్దు చెక్పోస్టు అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో జేజే పాఠశాల వద్ద అమ్రాబాద్ మండలం మననూరు వద్ద శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై చెక్ పోస్టు ఏర్పాటు చేశామని తెలిపారు చెక్ పోస్ట్ ల వద్ద ఎస్ ఎస్ టి టి 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. పోలింగ్ కేంద్రాలను రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఓటర్లకు అందుబాటులో ఉండే విధంగా మరో 74 కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం 339 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు 74 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 16 568 మంది ఓటర్లకు ప్రతి ఒక్కరికి ఇంటికి వెళ్లి పోలింగ్ స్లిప్పులను అందజేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు నియోజకవర్గంలో రెండు రోజుల 47,621 అందులో 1,24382 పురుషులు కాగా 1,2323 మహిళలు ఉన్నారని అందులో ట్రాన్స్ జెండర్స్ మరో ఐదు మంది ఉన్నారని వివరించారు. నియోజకవర్గంలో 76 సర్వసాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు గుర్తించమని అందుకు సంబంధించి శాఖ వారు తగిన భద్రత చర్యలు తీసుకుంటున్నారని అన్నారు మండలాల వారీగా ఉప్పునుంతల 12,అచ్చంపేట 18, లింగాల 6, వంగూరు 8, అమ్రాబాద్ 7, బల్మూర్ 3, చారకొండ 4, పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని అన్నారు. మొత్తం 44 రోడ్లలో రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారికి వివరిస్తామన్నారు. అందుకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పూర్తి సహకారం అందించాలని కోరారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీలో చేరికలు

### - ఎంపీ ఎన్నికలలో బీజేపీ 400 సీట్లు సాధించడం ఖాయం - బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై మాజీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ దేవేందర్, కాశీంనగర్ గ్రామ వార్డు మెంబర్ నాగరాజు, యువ నాయకుడు శివ ఆధ్వర్యంలో యువకులు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనపట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున యువకులు బిజెపి పార్టీలో చేరడం జరుగుతుందని, మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయం ఖాయమైందని, ఈ పర్యాయం 400 సీట్లు దాటడమే బిజెపి లక్ష్యమని జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాల్లో చారిత్రాత్మకంగా భారతీయ జనతా పార్టీకి 400 పైచిలుకు రావడం ఖాయమని, మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, హరికృష్ణ, వెంకటేష్, గుండెమోని శివ, సత్యం, ఎం వెంకటేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి భాశెట్టి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి , మీడియా ఇన్చార్జి పెద్దిరాజు,అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీనివాసులు గౌడ్, మండల అధ్యక్షులు సంద వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ బీచుపల్లి నాయుడు, ఎద్దుల అశోక్ , నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన మొదటిరోజు పదో తరగతి పరీక్షలు

### - ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన ఎస్సై విజయ్ భాస్కర్, పోలీస్ సిబ్బంది



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణంలో మండల కేంద్రానికి సంబంధించిన పరీక్షా సెంటర్లు అన్ని ఐజ పట్టణంలో ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయడం వలన పట్టణం మొత్తం విద్యార్థులతో కోలాహలంగా మారింది. మండల కేంద్రంలో వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు మండలంలోని పరిశీలించామని అన్ని చోట్ల ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని అధికారులు అన్ని విధాలుగా విద్యార్థులకు సహాయకారాలు అందించారు, వేసవి కాలం సందర్భంగా ప్రతి సెంటర్ వద్ద వైద్య శాఖ వారు వారి సిబ్బంది ని అందుబాటులో ఉంచి అత్యవసరంగా అవసరమయ్యే ఓఆర్ఎస్ ప్యాకెట్లను వివిధ రకాల ఔషధాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థుల ప్రశాంత వాతావరణంలో మిగతా పరీక్షలు కూడా రాసి ఉత్తీర్ణులు అయ్యి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై దీవించారు.

# విద్యార్థుల పోరాట ఫలితమే పీయూలో ఇంజనీరింగ్, లా కళాశాలలఏర్పాటు




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** కళాశాలల కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు అన్నారు. పాలమూరు యూనివర్సిటీ లో విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం ఈ సందర్భంగా పియుజెఎసి చైర్మన్ బత్తిని రాము మాట్లాడుతూ, విద్యార్థుల పోరాట ఫలితంగా నేడు పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ లా కళాశాలల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా ప్రతిపాదనలు పంపించాలని అదేవిధంగా అన్ని కోర్సులను రెగ్యులర్ పరిధిలోకి తీసుకొని రెగ్యులర్ అధ్యాపకుల, అధ్యాపకేతర పోస్టుల కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కళాశాలల ఏర్పాటు కోసం కృషిచేసిన మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి ,వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ కి అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని త్వరలోనే విజయోత్సవ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్షుడు మహేష్ ,ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు గణేష్ మాదిగ, పిడిఎస్‌యు అధ్యక్షుడు జగదీష్ సంఘాల నాయకులు ఆంజనేయులు లేపాక్షి వంశీ వెంకటేష్, ప్రశాంత్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు



**మనవపాడు, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలై పదవ తరగతి పరీక్షకు హాజరు కాలేకపోయిన సంఘటనసోమవారం మానవపాడులో చోటుచేసుకుంది. మానవపాడు మండల మండల పరిధిలోని చిన్న పోతులపాడు గ్రామానికి చెందిన ప్రవీణ్ మధు అనే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు గ్రామం నుండి మండల కేంద్రంలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయం ద్విచక్ర వాహనం పై ఇద్దరు బయలుదేరారు. ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గం మధ్యలో బైక్ అదుపుతప్పి విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు ఇద్దరు విద్యార్థులను మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు ప్రథమ చికిత్స చేయించి. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం జరగడంతో ఇద్దరు విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరు కాలేకపోయారు. మండలంలో బస్సు సౌకర్యాలు సక్రమంగా లేకపోవడం ప్రధాన కారణమని, గ్రామాలలో ఉండే రహదారుల మొత్తం గుంతలు మాయంగా మారడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, ఇలాంటి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ఏ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** హనుమాన్ గడ్డ కాలనీలో సోమవారం కొంకలి విష్ణు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సభ్యసిల్లారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య శాంతయ్య శ్రీరాములు శంకర్ శివ కృష్ణయ్య యాదగిరి బాలయ్య సామెల్ పర్వతాలు శివాలు శివుడు నాగరాజు భాస్కర్ వెంకటేష్ మల్లేష్ పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరు మృతి



**కృష్ణ మేజర్‌న్యూస్:** కృష్ణ పోలిస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో రెండు బైకులు ఎదురెదురుగా బలంగా ఢీ కొనడంతో ఆలంపల్లి ఆంజనేయులు (42) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం తంగిడిగి గ్రామానికి చెందిన ఆలంపల్లి ఆంజనేయులు గుడేబల్లూర్ లోని వివాహానికి హాజరై తిరిగి బైక్ పై స్వగ్రామానికి వస్తుండా, నేరడుగం గ్రామానికి చెందిన గుంట గణేష్ అనే వ్యక్తి బైక్ పై అజాగ్రత్తగా అతివేగంతో బైక్ ను ఢీ కొట్టడంతో ఆలంపల్లి ఆంజనేయులు తలకు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతిచెందారు. మృతిడి భార్య ఆలంపల్లి పద్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రగతిశీల సమాజ్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ ఖాదర్

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** ప్రగతిశీల సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ యొక్క మారథాన్ సమావేశం మహబూబ్‌నగర్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశం పెద్దగా ఫలవంతం కాలేదు. కానీ 4 నుండి 6 పార్లమెంట్ నియోజకవర్గాలలో తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ సహా పలువురు నేతలు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రగతిశీల సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ, వివిధ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీచేసే ఆసక్తి గల అభ్యర్థులందరి గురించి ఈ రోజు చర్చించాం. న్యూఢిల్లీలోని ప్రగతిశీల సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సునీల్ కుష్వాహాకు నివేదిక పంపబోతున్నాం. 3 నుంచి 4 రోజుల్లో జాతీయ నాయకత్వం నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు అందితే దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు ఎర్ సునీల్ కుష్వాహ్ ఆదేశాల మేరకు అబ్దుల్ ఖాదర్‌ను మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రగతిశీల సమాజ పార్టీ అభ్యర్థిగా ప్రటించారు.

# వేసవి కాలంలో ఉదయం వేళల్లో ఉపాధి పనులు చేసుకోండి

### - కూలీల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలి - ఎంపీడీఓ ఆంజనేయులు



**లింగాల,మేజర్ న్యూస్:** వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉంది కాబట్టి కూలీల సౌలభ్యం కోసం ఉపాధి హామీ పనులను ఎండ ప్రారంభం కాకముందే ప్రారంభించాలని ఎంపీడీఓ ఆంజనేయులు సూచించారు. సోమవారం బాకారం, కోమటికుంట గ్రామాలలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీల మస్టర్లను తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా ఉదయం 7 గంటలకు పనులను ప్రారంభించి మధ్యాహ్నం 1 గంటల పనులు పూర్తి చేయాలన్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత మరింత పెరుగుతున్న కారణంగా పనులు జరిగే ప్రదేశాల్లో కూలీలకు వసతులను కల్పించాలని ఉపాధి పనుల సిబ్బందిని ఆదేశించారు. వేసవి తాపానికి కూలీలు గురి కాకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం వేళలో పనులు చేయడానికి కూలీలు సిద్ధం కావాలని, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. వలసలను నివారిస్తూ స్థానికంగా కూలీలకు ఈ పథకంలో భాగంగా ఉపాధి కల్పించాలని అన్నారు.జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి కూలీ పనులకు వచ్చే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి రోజు కూలీల హాజరు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. గ్రామాలలో కూలీల సంఖ్య పెంచాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి పనుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ,పెరుగుదల పట్ల తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కర్ణ నాయక్, ఏపీవోఇమామ్ అలీ, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

### - పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మార్చ్ 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 41 పరీక్షా కేంద్రాలలో మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 7212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 7179 మంది పరీక్షకు హాజరైనారని, మిగితా 33 మంది విద్యార్థులు గైర్ హాజరు అయినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ లను అనుమతించవద్దని తెలిపారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జాబు పత్రాలను సరియైన భద్రత మధ్య స్కార్టుతో తరలించాలని అన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు వచ్చి జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందజేశారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి పరస్పర గొడవలు 02, భార్యాభర్తల ఫిర్యాదులు 02, భూ తగాదా ఫిర్యాదులు 03, మొత్తం 07 ఫిర్యాదులు అందాయి.

## అయిజలో నేడు రైతు అవగాహన సద్ధస్సు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు సమస్యల పరిష్కారం

**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలో శాస్త్రవేత్తలు రైతులకు ఆ ఇంఫాం కూరగాయలు వేసవి పంటలు మరియు ఇతర పంటలలో ఆశించే తెగుళ్ల పురుగులు వాటి యొక్క నివారణ అవసరమయ్యే సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరుగుతుంది ప్రస్తుతం వారు పండించే పంటల సమస్యల గురించి ఏమైనా సమస్యలు ఉంటే శాస్త్రవేత్తలు ఆ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం లభించే విధంగా సమాధానం చెబుతూ తగు సలహాలు సూచనలు అందజేస్తారు. అవసరమగు రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐజ మండల వ్యవసాయ అధికారు లు తెలిపారు.

## లోక్ సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి జి రవి నాయక్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ కోరారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లో భారత ఎన్నికల సంఘం మార్చి 16 న లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ,అదనపు ఎస్.పి.రాములు తో కలిసి జిల్లాలో సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ వివరిస్తూ ఎనికల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. మహబూబ్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొడంగల్,నారాయణ పెట్,మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్,షాద్ నగర్, 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఓటరు జాబితా ప్రకారం మ 16 లక్షల 80 వేల 348 మంది ఓటర్లు, 1226 మంది సర్వీస్ ఓటర్లు, 69 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.అర్. ఓ.కె.వి.వి.రవి కుమార్,డి.పి.అర్. ఓ.పి.శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా, పాత్రికేయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత అందించిన డాక్టర్ జిల్లెల ఆదిత్యా రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని కాశీంనగర్‌లో మూడావత్ కిషన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఏఐపీసీ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్యా రెడ్డి మృతుడి కుటుంబాని పరామర్శించి, కిషన్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం వారికి చేయుత అందించారు. ఆయన వెంట వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ నారాయణ, ఎం.డి.బాబా, గోపాల్ పేట కార్యదర్శి జిల్లేల ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏఐపీసీ కోఆర్డినేటర్ వంశి, మాజీ సర్పంచ్ రాములు తదితరులు ఉన్నారు.

## వేరుశనగ గరిష్ట ధర 7201



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 7201, మోడల్ ధర 6609,99, కనిష్ట ధర 6111,99 ధర పలికిందని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి భగవంతు సోమవారం తెలిపారు. మార్కెట్ యార్డుకు వచ్చిన 108 బస్తాలకు గాను 32 క్వింటాల 40 కేజీలు కావడం జరిగిందని భగవంతుని పేర్కొన్నారు, మార్కెట్ యార్డులో కొనుగోలు చేసేటప్పుడు రైతులు కాంట వద్దనే ఉండాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు భగవంతు వెల్లడించారు.

## కెజిబివిని తనిఖీ జిసిడిఓ శుభలక్ష్మి



**మేజర్ న్యూస్ :** కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం జిసిడిఓ శుభలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకుని వంటరూంతో పాటు స్టోర్ రూంను అదేవిధంగా రికార్డులను పరిశీలించారు విద్యార్థులకు వండిన బోజనాలను రుచి చూశారు. విద్యార్థుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా పదోవ తరగతి విద్యార్థులకు వార్షిక పరిక్షల గురుంచి తగిన సూచనలు ఇచ్చారు ఆమె వెంట ఎస్ఓ రమాదేవి, టీచర్స్ తేజ, గౌతమి మంజుల ఉన్నారు.

## ఎంపీఓ పై దాడికి నిరసన




**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కొడేరు మండల ఎంపిఓ పై చెప్పుతో దాడి చేయడానికి నిరసిస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎం పి ఓ తోపాటు పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపివో అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులపై అకారణంగా దాడి చేయడం సరైనది కాదని ఎంపీ ఓ పై దాడిని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సూపర్డెంట్ మోసీన్. సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటి జూనియర్ అసిస్టెంట్ వెంకట్రా ములు పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్ ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఒక్క కెమేరా 100 మంది పోలీసులకు సమానం

### - సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ రిథిరాజ్ - పిల్లలకు బైక్స్ ఇవ్వకండి.. డిఎస్పీ సత్యనారాయణ





**మనవపాడు మేజర్‌న్యూస్:** 24 గంటలు మనం విధులు నిర్వహించిన అలసిపోతాం... కానీ నిరంతరం నిజాన్ని ఇట్లే చూపుతూ, కులం మతం అని తేడాలేకుండా చూయిస్తూ అలుపెరగకుండ అనునిత్యం పని చేసేది ఒక సీసీ నిఘా నేత్రాలని ఎస్పీ రిథిరాజ్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడు మండలంలోని పల్లెపాడు గ్రామంలో రైతుసంఘం ఆధ్వర్యంలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంను జిల్లా ఎస్పీ రిథిరాజ్ ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ రీతిరాజ్, డిఎస్పి సత్యనారాయణను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా ఎస్పీ రితిరాజ్ మాట్లాడుతూ గ్రామాల్లో నిఘా నేత్రాలు ఉండడంతో క్రైమ్ రేటు తగ్గుతుందని, అందరిలో ఒక భయం అనేది ఏర్పడి తప్పులు చేయకుండా జాగ్రత్తగా ఉండుటకు ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. సి సి ఫుటేజ్ లో ధనిక పేద నాయకులు పెద్దలు, అని చూడకుండా ప్రతి ఒక్క విషయం క్యాప్చర్ చేసి ఫుటేజీ విడుదల చేస్తుందని తెలిపారు. గ్రామస్తులందరూ కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషమని, ఇలాంటి కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సెల్ఫోన్లో వచ్చే ఓటీపీలను కొత్త వ్యక్తులకు ఎవరి కూడా చెప్పవద్దని, అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ మనం వేసే ప్రతి అడుగు చాలా ముఖ్యమని, దూరాలోచనలకు దూరంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. సైబర్ నేరాలతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 ఏళ్లు లోపు ఉన్న చిన్నారులకు బైక్స్ ఇవ్వద్దని, ర్యాగింగ్లు మహిళలను వేధించడం వంటి పనులు చేస్తే చట్టరీత్యా అది ఎవరైనా సరే శిక్షించా బడతారని సూచించారు. సిసి కెమెరాల నిఘ అనేది చాలా పవిత్రమైనదని, ప్రతి గ్రామంలో ఇలాంటి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. నిజాన్ని నిష్పక్షపాతంగా చూయిస్తదన్నారు. గ్రామ అభివృద్ధితోపాటు విద్యార్థుల చదువులపై కూడా దృష్టి సారించాలని తెలియజేశారు. సిఐ రవిబాబు, ఎస్సైలు స్వాతి వెంకటేష్, రైతు సంఘం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ఎంపిఓపై దాడిని తీవ్రంగా ఖండించాలి



**మగనూర్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎం పి ఓ పై జరిగిన దాడికి నిరసనగా మాగానూర్ మండల ప్రజా పరిషత్ నందు ఎంపీవో .పంచాయతీ కార్యదర్శులు, మరియు కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో అన్ని శాఖల అంటే అత్యధికంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముంగిట్లోకి తీసుకువెళ్లి గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న శాఖ పంచాయతీరాజ్ శాఖ అట్లాంటి పంచాయతీరాజ్ శాఖలో అతి ముఖ్యమైన మండల పంచాయతీ అధికారిపై మండల పరిషత్ అధ్యక్షులు దాడి చేసి కొట్టడం అమానుషం. పంచాయతీరాజ్ శాఖలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా గ్రామాల మండలాల అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి తన వంతు బాధ్యతలను చేపడుతున్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని దాడి చేసిన ఎంపీపీ పై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగినట్లయితే మా కార్యాచరణను తెలియజేయవలసి ఉంటుందని తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు.

## పది పరీక్షలు షురూ.. తొలి రోజు ప్రశాంతం



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. సోమవారం జిల్లా వ్యాప్తంగా 59పరీక్ష కేంద్రాల్లో తొలి రోజు తెలుగు ప్రథమ భాష పరీక్షకు 10532 విద్యార్థులకు గాను 10513 మంది విద్యార్థులు హాజరు కాగా 19మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు తెలిపారు. తొలి రోజు పరీక్షలకు విద్యార్థులు తల్లిదండ్రులతో, వారివారి బంధువులతో పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకున్నారు. జిల్లా కేంద్రం, బిజినపల్లి మండలంలోని పరీక్షా కేంద్రాలను డీఈవో సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్కాడ్స్ బృందాలు వివిధ మండలాలలోని 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడ డిబార్‌కు కానీ, మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 99.8శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్లలోపు జిరాక్స్ కేంద్రాలను మూసివేశారు. జిల్లాలో తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన వెల్లడించారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో నర్సింగాయపల్లి 4 వ వార్డులో మరణించిన కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలో 4వ వార్డుకు చెందిన కడమంచి అలివేల అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. అదే వార్డుకు చెందిన నక్క రాములు, వెంకటయ్యలు ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ,కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మసూర్ ఆలీలు కడమంచి అలివేలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఎంఈఓ బాసు నాయక్ సోమవారం తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 8 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 1733 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన వెల్లడించారు, 8 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆయన తెలిపారు, పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని బాసు నాయక్ పేర్కొన్నారు.

## సంత్ సేవాలాల్ భవన నిర్మాణానికి 20 లక్షల ప్రొసీడింగ్ అందించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజక వర్గంలో గత నెల 18న సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హాజరై నిర్వహించిన సమావేశంలో సంత్ సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం కోసం మంజూరు అయిన 20 లక్షల ప్రొసీడింగ్ కాపీని గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్,ప్రధాన కార్యదర్శి దగ్గు నాయక్ గిరిజన ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, అచ్చంపేట మండల జడ్పిటిసి మంత్రియా నాయక్, గిరిజన సేవా సంఘం కార్యనిర్వాహణ అధ్యక్షులు చత్రు నాయక్, కోశాధికారి నాగనాయక్, ప్రచార కార్యదర్శి, భారత రాథోడ్,ఉపాధ్యాయ సంఘం నాయకులు రవి నాయక్, గిరిజన యువజన విభాగ అధ్యక్షులు నరసింహా నాయక్ సమక్షంలో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గిరిజన సేవా సంఘం తరఫున ఇచ్చిన మాట నిలబెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## నూతన మోటార్ వాషింగ్ షాప్ ప్రారంభించిన ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబుపేట మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ అపోజిట్ కు యువకుడి నూతన శ్రీరామ మోటార్స్ ఫోమ్ వాషింగ్ షాప్ ను ఓపెన్ డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదువుకోవాలని, సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు, ప్రపంచాన్ని మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎవరైనా లిఫ్ట్ అడిగితే సహకరించాలని కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు - ఎంఈఓ చంద్రుడు నాయక్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ తెలిపారు. మొత్తం మండలంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 788 మంది విద్యార్థులకి గాను 787 మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్ష రాసినట్లు వారు తెలిపారు. ఒకరు గైరాజరైనట్లు తెలిపారు సెంటర్లవారీగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో216 మంది విద్యార్థులు, తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో172 మంది విద్యార్థులు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో210 మంది విద్యార్థులు, కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో189 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంట్ ఆఫీసర్ చీఫ్ సూపర్డెంట్ తో పాటు ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష సెంటర్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేసినట్లు వారు తెలిపారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం. 120 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎం.సి.ఎం.సి) ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్, అదనపు ఎస్.పి.రాములు తో కలిసి సోమవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం,పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయం లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటి లైట్ ఛానల్‌లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రకటనలు,బల్క్ ఎస్.ఎం.ఎస్., వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డి.అర్. ఓ కె.వి.వి.రవికుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్ మేషన్ ఇంజనీర్ ఇస్రా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలోకి కొండాపూర్ వివిధ పార్టీల నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలను బీజేపీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ ఎంపీ స్థానం బీజేపీ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ కోరారు. సోమవారం ఆయన తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నాగూర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వివరిస్తూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈనెల 16న షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు "సువిదా" పోర్టల్ ద్వారా అనుమతులు పొందవచ్చని తెలిపారు. పత్రికలలో ప్రకటనల కోసం ఎం.సి. ఎం.సి. ద్వారా అనుమతులు పొందాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణలపై "సి" విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన 100 నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ల నిర్వాకం వల్ల ఇబ్బంది పడుతున్న రైతులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** కొంతమంది తహసిల్దార్ ల నిర్వాకం వల్ల రైతులకు ఇబ్బంది పడుతున్నారు తహశీల్దార్ ల విధి నిర్వహణ వలన రైతుల భూములు వివరాలు సరిగా లేకపోవడం తో రైతుబంధు విషయంలో ఒక రైతు పేరు మీద భూమి ఉండి మరొకరికి ఉండడంతో చాలా పట్టా పాస్ బుక్కులో తిరిగి సరిచేసే అవకాశం లేకపోవడం నేటికి రైతులు భూములు కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చింది ఇన్నాళ్లుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఉపయోగం లేక పోతుంది. దోరేపల్లి గ్రామానికి చెందిన రైతు ఎడ్ల అంజయ్య వారి తండ్రీ యొక్క పట్టా భూమి సర్వే నెంబరు 316 లో 3-00 ఎకరాల భూమి పట్టా సర్టిఫికెట్ సీలింగ్ ఇచ్చినారు. కానీ నేటికీ పట్టా పాస్ బుక్ లో వివరాలను ఎక్కించడం లేదు అని సోమవారం నారాయణపేట కలెక్టర్ గారికి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456